News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :129 | ఖమ్మం | గురువారం, జూన్ 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

- భారత నావికుల రక్షణ మాకు ముఖ్యం
- ఆంక్షలు తొలగించడం ప్రపంచానికి అవసరం
- ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ
- ప్రధాని మోడీ తనకు మంచి మిత్రుడు
- మరోమారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

హర్మూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మూజ్ తెరవడంతో ప్రపంచ

వివరాలు 2లో..

## ఇరాన్ యుద్ధంతో ఇంధన సంక్షోభం

- ఇంధన సంక్షోభంలో ప్రపంచ దేశాలు
- ఆర్థికంగా వెనకబడ్డ దేశాలను ఆదుకోవాలి
- జి-7 సైదస్సులో ప్రధాని మోడీ వెల్లడి


ఫ్రాన్స్‌లోని ఎవియాన్-లే-బేలో బుధవారం జరిగిన జీ-7 కూటమి దేశాల సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీడీపీ, వాణిజ్య గణాంకాలను దాటి, ఆర్థిక వృద్ధిపై చర్చలు ఉండాలన్నారు. 'అందరికీ సమాన, స్థిర ఆర్థిక వృద్ధి అంశం'పై చర్చ జరపడం మంచి విషయమన్నారు. వృద్ధి గురించి ప్రస్తావన వస్తే.. జీడీపీ, వాణిజ్య గణాంకాలు ప్రధానంగా ఉండకూడదు. ఎవరిది వృద్ధి..ఎవరికి వృద్ధి.. అది ఏ దిశలో ఉంది.. అనే అంశాలను చర్చించాలని మోదీ పేర్కొన్నారు.

వివరాలు 2లో..



## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం

వివరాలు 2లో..

## జొన్నల కొనుగోలుకు లంచం డిమాండ్

**మనస్తాపంతో రైతు ఆత్మహత్య**

రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అప్పులు చేసి పంటలు పండిస్తే కొనేనాథుడు లేక వర్షాలకు ధాన్యం తడిసిపోయి రైతులు అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన నుగూరే పాండురంగ్(48) అనే రైతు తాను పండించిన జొన్న పంటను విక్రయించేందుకు మే 23న తేదీన సిరికొండ కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాడు. హమాలీలకు డబ్బులు



## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం
# నామోషీ కాదు

- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమతాలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఆరుట్లలో రూ.15 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- స్కూల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అంతర్జాతీయ ప్రమాణాలతో పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- ఆరుట్లలో సరదాగా గడిపిన సీఎం రేంవత్ రెడ్డి
- స్కూల్ విద్యార్థులతో కలసి సీఎం బ్రేక్ ఫాస్ట్..
- ఫుట్ బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సీఎం

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు

వివరాలు 2లో..

## సీఎం రేవంత్‌తో ఈషాసింగ్ భేటీ

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత ఈషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/పిస్టల్) 2026 పోటీల్లో స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈషా సింగ్‌ని సిఎం రేవంత్ అభినందించి, సత్కరించారు.



# రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే

- దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్ మళ్లీ సీఎం
- సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన
- పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తలతో భేటీ



రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు

వివరాలు 2లో..

## వరంగల్ పర్యటనలో
# పవన్ కళ్యాణ్

అభిమాని చిన్నారి నిరంజన్‌కు పరామర్శ
వైద్యం కోసం లక్ష రూపాయాల ఆర్థికసాయం
భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన

వివరాలు 2లో..

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

బెంగాల్, బిహార్‌లే ఇందుకు నిదర్శనం
మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య



'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి

వివరాలు 2లో..

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు

వివరాలు 2లో..

## పుల్వామా తరహాలో మరో దాడికి ఎత్తు

**ఐఎస్ఐ ఉగ్రవాదుల ముఠా అరెస్ట్**

పాకిస్థాన్ గూఢచారి సంస్థ అయిన ఐఎస్ఐ మద్దతుతో భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్జాతీయ ఉగ్రముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేయగా.. వారిలో ఆరుగురు ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. గాజియాబాద్‌లో అరెస్టయిన ఆరుగురిలో నలుగురు గతంలో

వివరాలు 2లో..

## రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఉచిత కందుల పంపిణీ -- బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక లో జరిగిన కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ బోత్ మీూ శ్రీ. అనిల్ జాదవ్ గారు తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత కందుల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే,నాడు కెసిఆర్ గారు రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు , నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమం మండల మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## చింతకాని నూతన ఎస్ఐ నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ ను చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువై శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. చింతకాని మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా మరియు పోలీసు శాఖల మధ్య సమన్వయం కొనసాగాలని పేర్కొన్నారు.ఎస్సై నరేష్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టబద్ధమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని, ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు.....ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ మల్లేశ్వరి, ప్రజా దర్బార్ గడ్డం విజయ్, అంబటి శాంతయ్య శెట్టి సురేష్ ఆర్గాన్ న్యూస్ రామారావు, కోటేశ్వరరావు సి కె న్యూస్ పిచ్చయ్య,గద్దర్ న్యూస్ కరుణాకర్,రణధీర్, టైమ్స్ ఆఫ్ వార్త
జొన్నలగడ్డ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన సమర్థవంతంగా అమలు చేయాలి.

**| జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 17,** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన జిల్లా కుష్టు నిర్మూలన కార్యక్రమాల పై డిపిఎంఓలు (లెప్రసీ) హెల్త్ ఎడ్యుకేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కుష్టు వ్యాధి అనుమానితులను త్వరితగతిన గుర్తించి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ ఎండిటి చికిత్స ప్రారంభించి పూర్తిస్థాయిలో పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో యాక్టివ్ కేస్ సెర్చ్, కాంటాక్ట్ సర్వేలు, ఫాలోఅప్ పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని హెల్త్ ఎడ్యుకేటర్లకు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్స, వైకల్య నివారణ చర్యలు, స్వీయ సంరక్షణ పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, గ్రామ సభలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పోషణ కమిటీ సమావేశాల ద్వారా ఆరోగ్య విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అంతేకాకుండా ఐఈసీ బీసీసీ కార్యక్రమాలను బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో రికార్డులు, నివేదికలను సకాలంలో నవీకరించడం, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాలలో చేతబడి, బాణమతి క్షుద్ర పూజలు మూఢనమ్మకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని ఆరోగ్య విద్యా బోధకులకు ఆదేశించారు ఈ సమావేశంలో డాక్టర్ ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, భద్రూ పీజీయోతెరపిస్ట్ , మోహన్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్లు జయలక్ష్మి, రమాదేవి ,బేబీ , వినయ్ కుమార్, బద్రు, ప్రతిభ,సంబంధిత జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

**| జిల్లా కలెక్టర్ అంకిత్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 17,** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇంజినీరింగ్ అధికారులతో కళాశాలల్లో కొనసాగుతున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు రూ.3.31 కోట్ల వ్యయంతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న విద్యుదీకరణ, మరుగుదొడ్ల మరమ్మత్తులు, నూతన తరగతులు గదుల నిర్మాణం, భవనాల మరమ్మత్తులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కళాశాలల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కళాశాలల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం కళాశాలో విద్యార్థుల చేరికలు, ఇంటర్మీడియట్ ఫలితాలు, ఉత్తీర్ణత శాతంపై ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ, 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం.



కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా సమావేశం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 17,** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ. ఏ క్లబ్ నందు మంగళవారంన కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 20వ ఢ 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గత 19వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియా లో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు 19వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీరో హాం ( ప్రమాద రహిత) తో పనిచేయాలని తెలియజేశారు. అనంతరం ఇల్లందు ఏరియా గత 17వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు.అనంతరం డీజీఎంఎస్ అధికారులు, డీడీఎంఎస్ లు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి రవాణా చేసినందుకు కొత్తగూడెం ఇల్లందు ఏరియా వారిని అభినందించారు, ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను ఇంకా మెరుగు పరచుకొని రక్షణతో కూడిన ఉత్పతి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది.కొత్తగూడెం ఢ ఇల్లందు ఏరియాలలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు వర్క్ మైన్ ఇన్స్పెక్టర్స్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఢ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు తో పాటు ఐ. సత్యనారాయణ, డీఎంఎస్ (మైనింగ్), హైదరాబాద్ రీజియన్ టి. హరి ప్రసాద్, డీడీఎం ఎస్ (మైనింగ్) ఎస్కే. నాగుల్ మీరా, డీ డి ఎం ఏస్ (ఎలక్ట్రికల్) సుధీర్ కుమార్ బొల్లా, డీ డి ఎం ఏస్ (మెకానికల్) వి. మల్లికార్జున్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, కొత్తగూడెం ఏ ఎండి. రజాక్, ఐన్ టీ యూ సి వైస్ ప్రెసిడెంట్, కొత్తగూడెం ఏ ఎస్. వి. రమణ మూర్తి, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, కార్పొరేట్ ఎస్. పీతాంబరం, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్రీ ఎస్. సుధాకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సత్తుపల్లి (ఎస్పీ ఎల్ ) కోటేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, సత్తుపల్లి (ఎస్పీ ఎల్ఎండి. నజీర్ అహ్మద్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ, ఇల్లందు కె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్, ఇల్లందు ఎస్. వెంకట చారి, సీఎంపై, కార్పొరేట్రీ ఎం.వి. నరసింహారావు, సీఎం ఓ ఏ, కొత్తగూడెం శివ ప్రసాద్, సీఎం ఓ ఏ, ఇల్లందు కె. సాయి బాబు, జిఎం (సేఫ్టీ) కార్పొరేట్రీ సిహెచ్. శ్రీనివాస్, జిఎం సత్తుపల్లి ఎం. షాలెం రాజు, జిఎం కొత్తగూడెం వీసం కృష్ణయ్య, జిఎం, ఇల్లందు కృష్ణ గోపాల్ తివారీ, జిఎం (సేఫ్టీ), కొత్తగూడెం రీజియన్ఆర్. కిరణ్ రాజ్‌కుమార్, సిఎంఓ (సీఎంవో)శ్రీమతి ఎం. ఉష / జి. సునీల, ఎసిఎంఓ (ఏసీఎంవో), మెయిన్ హాస్పిటల్ (ఎం హెచ్), కొత్తగూడెం (కేజీఎంఎ), అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కాంట్రాక్ట్ రిప్రజెంటేటివ్స్, అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు మరియు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా స్టక్చర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని హైస్కూల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ.

**| పాల్గొన్న సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో ఉన్నటువంటి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని...ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యను అందుకోవాలని పాఠశాలలో అనుభవజ్ఞులు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థులకు సూచనలు చేశారు.

ప్రతి ఒక్క విద్యార్థి చదువులోనే కాకుండా ఆటల్లో కూడా ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచనలు చేశారు.

అనంతరం పాఠశాలలో నఉన్న అవసరాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క సమావేశంలో ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు కిలారు బాబురావు, ఎం రహీమ్ తుల్లా, కోలా నాగేశ్వరావు, నారపోగు రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం చైర్మన్ శ్రీ అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జగన్నాధపురం రైతు వేదిక నందు నిర్వహించారు

ఈ సమావేశంలో నూతన మార్కెట్ నిర్మాణం కోసం రూ. 41 కోట్ల 69 లక్షల రుపాయలతో రూపొందించిన డ్రాఫ్ట్ అంచనా వ్యయ వివరాలను , మార్కెట్ నిర్మాణం, రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో పాలకవర్గ సభ్యులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పర్సగాని తిరుపతిరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, సెక్రటరీ నామాల శ్రీనివాసరావు, డైరెక్టర్లు బందెల నాగార్జున, నర్సింశెట్టి శ్రీనివాసరావు, ఎస్.కె. కాసిం, సింగ్గ లక్ష్మి, సత్యం గౌడ్, భూక్యా బాలాజీ, వడేఢలి వీరరాఘవులు, గుండ వెంకటప్పయ్య, మేకపోతుల రేవతి, బాబు రామిరెడ్డి, మత్కేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ మాట -- అంగన్‌వాడి బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన

## మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి కోటేశ్వరరావు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మత్కేపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో "అమ్మ మాట -- అంగన్‌వాడి బడి బాట" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి కంచం ద్రౌపతి కోటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడి కేంద్రాలు ఎంతో కీలకమని, గ్రామంలోని ప్రతి చిన్నారి అంగన్‌వాడి కేంద్రంలో చేరి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్‌వాడి విద్యేనని పేర్కొంటూ, గ్రామంలోని అర్హులైన పిల్లలందరినీ అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించి వారి విద్యా ప్రస్థానానికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్ బడి సూపర్వైజర్ సత్యవతి, గ్రామ సెక్రెటరీ ఎస్ఆర్కె రెడ్డి ,అంగన్‌వాడి టీచర్స్, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభా స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు, అధికారులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 26న చింతకాని మండలాల్లోని పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా లచ్చగూడెం, జగన్నాధపురం,రామకృష్ణాపురం, గ్రామాల్లోని సభా స్థలాన్ని మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పరిశీలించారు. సభ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సభా స్థల పరిశీలన కార్యక్రమంలో.. చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ



కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో అంకితభావానికి నిదర్శనం...

- గిరిజన ఉత్తమ సేవ అవార్డు పొందిన మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి...
- పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు మారుపేరు...
- అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందంజ...
- సిబ్బందితో సమన్వయమే విజయ రహస్యం
- ప్రజల మన్ననలు పొందుతున్న సేవా దృక్పథం
- క్రమశిక్షణ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం
- ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించడం లక్ష్యం
- సేవా భావంతో అందరి ప్రశంసలు అందుకుంటున్న సూపరిండెంట్ గౌరీ ప్రసాద్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు ప్రతినిధి జూన్ 17,** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణతో ముందుకు సాగుతున్న మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల మన్ననలు పొందుతోంది. వైద్య సేవల విస్తరణ, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసినందుకు ఆసుపత్రి ఇటీవల గిరిజన ఉత్తమ సేవ అవార్డును అందుకోవడం విశేషం.

ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ నాయకత్వంలో వైద్య సేవలు మరింత మెరుగుపడుతున్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. క్రమశిక్షణ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఆయన సేవా దృక్పథం ప్రజల ప్రశంసలను అందుకుంటోంది.

సిబ్బందితో సమన్వయమే ఆసుపత్రి అభివృద్ధి విజయ రహస్యంగా నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులోనూ ఆసుపత్రి ముందంజలో ఉంది. వైద్య పరికరాల వినియోగం, పరిశుభ్రత, రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అత్యవసర వైద్య సేవల బలోపేతం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దీంతో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగింది.

ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోంది. మారుమూల గ్రామాల నుంచి వచ్చే గిరిజనులకు సులభంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రి అందిస్తున్న సేవలు ప్రజల ప్రశంసలను పొందుతున్నాయి.

సేవా భావంతో పనిచేస్తూ, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంలో సూపరిండెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రజాప్రతినిధులు, స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజా సేవే పరమావధిగా భావించి ముందుకు సాగుతున్న మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా నిలుస్తోందని పలువురు కొనియాడుతున్నారు.

## సర్కార్ బాయ్ చిత్ర మూవీకి క్లాప్ కొట్టిన

- దుబ్బాక ఎమ్మెల్యే
- ముఖ్య అతిథి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**జూన్ 17 (సి కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాడు “సర్కార్ బాయి” తెలుగు చిత్రం సినిమా షూటింగ్ కార్యక్రమం లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,

ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మూవీ షూటింగ్‌కు క్లాప్ కొట్టి అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ

తెలంగాణలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలని, గ్రామీణ ప్రాంతాల్లో చిత్రీకరణలు నిర్వహించడం ద్వారా స్థానిక కళాకారులకు, యువతకు అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. చిత్ర బృందానికి సినిమా విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

చిత్ర యూనిట్ సభ్యులు నిర్మాత రాంరెడ్డి, డైరెక్టర్ లారా,హీరో శ్రీరామ్, హీరోయిన్ హర్షిక, ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు, రెడ్డిపల్లి సర్పంచ్ నరసింహ సర్పంచ్ స్వామి, వివిధ పార్టీల అధ్యక్షులు వడ్ల నవీన్, ప్రజా ప్రతి నిధులు, బల్ చందర్, జ్ఞానేశ్వర్, మంచికట్ల శ్రీనివాస్, హరిశంకర్, నర్సింలు వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో, స్టాప్ డయేరియా కార్యక్రమాలపై చింతకానిలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : చింతకాని మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు, తహసీల్దార్ జే. బాబ్జీ ప్రసాద్ హాజరై ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జూన్ 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. మండలంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న 2,831 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అలాగే జూన్ 16 నుంచి జూలై 31 వరకు నిర్వహించనున్న స్టాప్ డయేరియా కార్యక్రమం అమలుపై చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, తాగునీటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు.

జూలై 27న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డీ వార్మింగ్ డే ) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై చర్చించారు. అదేవిధంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమం కింద పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి దోమల నివారణ చర్యలను పర్యవేక్షించాలని సూచించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, డెంగీతో పాటు ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఎంఈఓ ఎస్. రామారావు, ఎంపీఓ పర్వీన్ ఖైసర్, ఏపీఎం నాగపుల్లారావు, ఐసీడీఎస్ మరియు ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు ఇస్మాయిల్, జ్యోతిలక్ష్మి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారు - తెలంగాణలో మరోసారి కేసీఆర్ నాయకత్వానికే ప్రజల మద్దతు: కేటీఆర్

పాలేరులో ఎస్ ఐ ఆర్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**సి కే న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి , పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో యువనేత కేటీఆర్ కి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ దేనని, తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వానికే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమం కనుమరుగైందని, ఎక్కడ చూసినా కూల్చివేతలు, వేధింపులు, ప్రజావ్యతిరేక నిర్ణయాలే కనిపిస్తున్నాయని విమర్శించారు.పాలేరు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలలో ఎన్ని అమలు చేశారో స్థానిక మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రాష్ట్రంలో రెవెన్యూ తగ్గిపోతున్నప్పటికీ రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిపోయిందని, ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నా కొందరు అధికార వర్గాల ఆస్తులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయని విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో జరిగిన ఈడీ సోదాల సందర్భంగా బయటపడ్డ అంశాలపై ఇప్పటివరకు స్పష్టత ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ అవగాహనల కారణంగానే కొన్ని వ్యవహారాల్లో మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ మాత్రమే నిరంతరం పోరాడిందని, మిగతా జాతీయ పార్టీలు తెలంగాణ ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా వ్యవహరించాయని పేర్కొన్నారు.గిరిజనుల భూములు, రైతుల హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భూములను వివాదాస్పద జాబితాల్లో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. భూముల పేరుతో సెటిల్‌మెంట్లు, ఒత్తిళ్లు పెరుగుతున్నాయని అన్నారు.

రైతులు, బలహీన వర్గాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం రైతులకు అవసరమైన ఎరువులు అందించడం నుంచి వ్యవసాయానికి మద్దతు ఇవ్వడం వరకు ప్రతి విషయంలో ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. భూమి శిస్తు రద్దు చేసి రైతులకు ఊరట కల్పించిన కేసీఆర్ ప్రభుత్వానికి విరుద్ధంగా మళ్లీ రైతులపై భారం మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఇళ్ల నిర్మాణంపై గతంలో చేసిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలకు ఇళు ,, ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.

అహంకార పాలనను ప్రజలు గమనిస్తున్నారు ప్రస్తుత ప్రభుత్వంలో అహంకారపూరిత ధోరణి పెరిగిపోయిందని, అధికారులను, ప్రజాప్రతినిధులను గౌరవించని పరిస్థితి నెలకొన్నదని కేటీఆర్ విమర్శించారు. తోటి మంత్రులను కూడా గౌరవించకుండా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందన్నారు.

**ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని కేటీఆర్ వివరించారు. జూన్ 25 నుంచి జూలై 25 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు, డాక్యుమెంట్ల పరిశీలన, ఓటరు హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించబడిందన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు.నిజాయితీగా ఎన్నికలు జరిగితే తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రజలు ఘన విజయం అందిస్తారని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు, రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ శ్రీ తక్కళ్లపల్లి రవీందర్ రావు గారు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి గారు, శ్రీ మెచ్చా నాగేశ్వరరావు గారు, మాజీ జడ్పీ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజ్, నాయకులు శ్రీ ఏనుగుల రాకేష్ రెడ్డి గారు, భద్రాద్రి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ల రాజేందర్, ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి , పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్ శివసేనారెడ్డి







**సి కే న్యూస్ ప్రతినిధి హకీంపేట :** హకీంపేటలోని తెలంగాణ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి. వంటగది డైనింగ్ హాల్ విద్యార్థుల బెడ్ రూమ్ పాఠశాల తరగతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన చైర్మన్ శివసేన రెడ్డి. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాల్సిన భోజనాన్ని అందించాలని, పరిశుభ్రతకు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. నూతనంగా హనుమకొండలో క్రీడా పాఠశాల ఏర్పాటు చేయడమే కాకుండా గచ్చిబౌలి స్టేడియంలో మరియు ఎల్బీ స్టేడియంలో నూతనంగా క్రీడా అకాడమీలు ఏర్పాటు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పలు క్రీడాంశాల్లో నూతన అకాడమీలో ఏర్పాటు చేస్తూరాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడల ద్వారానే భావి సమాజం నిర్మించాలనుకుంటున్న ముఖ్యమంత్రి గారి ఆశయాల మేరకు అధికారులు కోచులు సిబ్బంది పని చేయాలని , విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించమని, అన్ని అకాడమీ లను పాఠశాలను తరచుగా ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఎవరైనా విధుల్లో అ లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఓ ఎస్ డి మమత, కోచులు, టీచర్లు పాల్గొన్నారు

## పిల్లలకు ఉచితపాఠ్యపుస్తకాలు పంపిణీ




### సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజి గౌడ్

**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయినిగూడెంలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాయనీగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిక్స్ టు టెన్త్ పిల్లలు ప్రైవేట్ స్కూళ్లకి వెళ్లకుండా గవర్నమెంట్ స్కూళ్లకు వెళ్లాలని సదుద్దేశంతో ప్రైవేట్ స్కూళ్లలో క్వాలిఫై లేని టీచర్లు ఉంటారు గవర్నమెంట్ స్కూళ్లలో మంచిగా చదివి ఉద్యోగం సంపాదించి క్వాలిఫై అయిన టీచర్లు ఉంటారు కాబట్టి ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్కు పంపియవలసిందిగా సర్పంచ్ కోరారు

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శత్రు నాయక్ ఏఏపిసి చైర్మన్ సుహాసిని గ్రామ కార్యదర్శి సునీత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నాగమణి మరియు ఉపాధ్యాయుల బృందం పిల్లలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలి...








**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆస్పత్రి అభివృద్ధి పై సమీక్ష సమావేశం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ అలంపూర్ చౌరస్తా లోని వంద పడకల ఆసుపత్రిలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు.బుధవారము అలంపూర్ చౌరస్తా లోని వంద పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే విజయుడు, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, డి సి హెచ్ ఎస్ రమేష్ చంద్ర తో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు.అనంతరం ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై చైర్మన్ హోదాలో ఆసుపత్రి అభివృద్ధిపై ఆరా తీశారు.ఆస్పత్రి దినదినాభివృద్ధి చెందుతున్నది. ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలను అందుబాటులో
ఉండాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రధానంగా మిషన్ భగీరథ తాగునీరు విద్యుత్ సమస్య,ఇన్వర్టర్లు కొనుగోలు, కంప్యూటర్స్ కొనుగోలు, ఈ ఎన్ టి మిషన్, ఎండోస్కోపీ మిషనరీ, మైక్రోస్కోప్ బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ కేంద్రం, ఆసుపత్రికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ, మార్చురికి సంబంధించిన వస్తువులను సమకూర్చాలని డి సి హెచ్ ఎస్ రమేష్ చంద్ర ఎమ్మెల్యే ని అదనపు కలెక్టర్ ని కోరారు. అలాగే ఆరోగ్యశ్రీ 38లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనట్లు డి సి హెచ్ ఎస్ పేర్కొన్నరు.సీసీ కెమెరాలు ఆసుపత్రి సైన్సు బోర్డు సెక్యూరిటీ గార్డు గదులు బయో వేస్టేజ్ గది వంటి వాటిని ఆసుపత్రిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ.. వంద పడకల ఆసుపత్రి ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఐదు ఎకరాలలో నిర్మించడం జరిగిందన్నారు.ఆస్పత్రి అభివృద్ధిపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో తీర్మానించిన అంశాలు అభివృద్ధి పనులు వచ్చే మూడు నెలల్లో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఈ కమిటీ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సంధ్యా కిరణ్ మై అలంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పిండి జయరాములు, పుల్లూరు గ్రామ సర్పంచ్ సునీత వివిధ శాఖల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియపై ముఖ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హుజూర్నగర్, సూర్యాపేట జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని, బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు మరియు ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలనలి (గా×=) ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్తగా పార్టీ కార్యకర్తలు, నాయకులు తీసుకోవాల్సిన వ్యూహాత్మక జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేసిన

– మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి =ా ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి మాజీ ఎంపీ, జిల్లా మాజీ అధ్యక్షులు లిబడుగుల లింగయ్య యాదవ్

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యకర్తల సమావేశంలో...

రాష్ట్ర నాయకులు రేగట్టే మల్లికార్జున రెడ్డి రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు కొప్పుల సైదిరెడ్డి జక్కుల నాగేశ్వరరావు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి , కడియం వెంకటరెడ్డి అరిబండి సురేష్ బాబు దొండపాటి అప్పిరెడ్డి , క్రిష్టిపాటి అంజి రెడ్డి , ఇరుగు పిచ్చయ్య , మన్నెం శ్రీనివాస్ రెడ్డి , సూరిశెట్టి బసవయ్య వీరం రెడ్డి శశీబి రెడ్డి , కృష్ణా నాయక్ చెన్నబోయిన సైదులు లక్కమల్ల జ్యోతి , చందుమల్ల జయబాబు , నాగండ్ల శ్రీధర్ , రాపోలు నవీన్ బచ్చు శ్రీనివాస్ రెడ్డి మాశెట్టి శ్రీహరి , బెల్లంకొండ అమర్ గౌడ్, పచ్చిపాల ఉపేందర్ నగేష్ రాథోడ్ సందీప్ నాయక్ , మరియు ప్రజా ప్రతినిధులు, దీ=ా పార్టీ శ్రేణులు, బూత్ ఇంచార్జి లు కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరయ్యారు

# యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్.

ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 17,** రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను సులభంగా బుక్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలోని బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అవసరాల కోసం సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. యూరియాను అవసరానికి మించి వినియోగించడం వల్ల భూసార సాంద్రత తగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో అధిక మొత్తంలో ఎరువులు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ సమతుల్య ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

జిల్లాలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలంలో ఐదు రైతు వేదికల ద్వారా యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 18001237157 సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.గత సీజన్‌లో రికార్డు స్థాయిలో మొక్కజొన్నను 2400 మద్దతు ధరకు కొనుగోలు చేసి, 1800 కు ప్రభుత్వం విక్రయించిందని నష్టాన్ని ప్రభుత్వమే భరించి రైతులకు అండగా నిలిచినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వంపై కొందరు తప్పుడు ప్రచారాలు చేపడుతున్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం కూడా అందులో భాగమేనన్నారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

అనంతరం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు యూరియా బస్తాలను జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా అందజేశారు.

టేకులపల్లి పర్యటనలో భాగంగా ఏ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ధారావత్ చుక్కి, భర్త టిక్లీ నిర్మిస్తున్న ఇంటిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతి, నిధుల విడుదల తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ బోడ బాలు, కొత్తగూడెం ఆర్‌డీఓ మధు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణి




**అయిజ జూన్ 17** అయిజలోని ప్రభుత్వ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రిన్సిపల్ శ్రీ ఆర్ మాన్య నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అభ్యసించడానికి అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ముఖ్యంగా విశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణం తో కూడిన తరగతి గదులు మరియు బోధనలో నైపుణ్యతను పెంచడం కోసం, విద్యార్థులకు ఆసక్తి పెంచడం కోసం గ్రీన్ బోర్డులు ,డిజిటల్ టీవీలు ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కోసం శుభ్రమైన త్రాగునీటి సౌకర్యం తో పాటు శుభ్రమైన టాయిలెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల మానసిక నైపుణ్యాన్ని శారీరక నైపుణ్యాన్ని పెంచడం కోసం ప్రతి రోజు యోగ,క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి మంచి ఫలితాలు పొందాలన్నారు . అదేవిధంగా మండలంలోని పదవ తరగతి పాసైన విద్యార్థులు వెంటనే అయిజలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొంది పై సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిర్లాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం.





- ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న చింతకాని ఎస్ఐ జి.నరేష్.
- వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం యాజమాన్యం మరియు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో...

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలోని బుధవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలోని వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని ఎస్ఐ జి. నరేష్, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.....పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా చింతకాని ఎస్ఐ జి నరేష్ మాట్లాడుతూ.... ఈ శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులు ఉచితంగా అందడం వల్ల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రత్యేకంగా అభినందించారు.

వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం క్యాంప్ నిర్వాహకులు పి.వెంకటేష్ మాట్లాడుతూ........
ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహద పడతాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వ్యాధుల నివారణకు, ముందస్తు గుర్తింపునకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో తిర్లాపురం గ్రామస్తులు 165 మంది పరీక్షలు చేయించుకున్నారు వారిలో 13 మంది డాక్టర్ గారు సలహాలు ఇవ్వడం జరిగింది. 34 మందికి ముందుచూపు తగ్గింది వారికి కళ్ళజోడు అవసరాన్ని డాక్టర్ కి తెలియజేశారు. 18 మందికి మెడిసిన్ ద్వారా నియంత్రించుకోవచ్చని తెలియపరిచారు. మా క్యాంపు ఇంతగా సక్సెస్ గా పూర్తి సహకారాలు అందించిన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నాగ సీతారత్నం మాట్లాడుతూ....ఇటువంటి సేవా కార్యక్రమాలకు మా సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఇటువంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో నిర్వహించినందుకు మా గ్రామ సర్పంచ్ చాపలు మడుగు వీరబాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్ఐ జి.నరేష్, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ సెక్రెటరీ ఉమారాణి, వార్డ్ సభ్యులు చాపలమడుగు మధు, అయితం విజయ, ఆశ వర్కర్ చాపలమడుగు రాణి, అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, గ్రామ దీపిక బెజవాడ సావిత్రి, గోగుల నరసింహారావు, బండి సైదులు, రేషన్ డీలర్ బండి యాకోబు, గోదాప్రసాద్, సువర్ణ కంటి నాగేశ్వరావు, గోదా వెంకన్న, మరీదు మధు, మరీదుశీను, మరీదు రామ్ లక్ష్మణ్, ఐతం రమేష్ , గోదరాధమ్మ, సుష్మ, శైలజ, శిరీష, గోదా రామారావు, బల్లి చిన్న వీరయ్య, వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఖమ్మం నిర్వాకులు వెంకటేష్, రామకృష్ణ ఈశ్వర్, గ్రామ పెద్దలు, యువతి యువకులు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్‌పై దారుణం.. నిందితుడికి 20 ఏళ్ల జైలు.

**గద్వాల సి కె న్యూస్ జూన్ 17** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి గద్వాల ప్రత్యేక పోక్సో కోర్టు కఠిన శిక్ష విధించింది.రాజోలి మండలానికి చెందిన నిందితుడిని దోషిగా తేల్చిన కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.2023 జనవరి 30న జరిగిన ఈ ఘటనపై బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.అనంతరం చేపట్టిన దర్యాప్తులో కీలక సాక్ష్యాలు,బాధితురాలి వాంగ్మూలం,సాక్షుల వాఖ్యాలను సేకరించి కోర్టుకు సమర్పించారు.విచారణ సందర్భంగా సమర్పించిన ఆధారాలు బలంగా ఉన్నాయని గుర్తించిన కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది.దీంతో రెండేళ్లుగా కొనసాగుతున్న కేసుకు తెరపడింది.ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగేలా సమన్వయంతో పనిచేసిన దర్యాప్తు అధికారులు,భరోసా కేంద్రం సిబ్బంది,ప్రభుత్వ అభియోగ పక్షం న్యాయవాదులు,కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు అభినందించారు.

## పొద్దుటూరు గ్రామంలో అంగన్వాడి 3 వ కేంద్రంలో నూతన అక్షరాభ్యాస కార్యక్రమలు లో పాల్గొన్న సర్పంచ్ మొగిలి కృష్ణయ్య



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రొద్దుటూరు గ్రామంలోని అంగన్వాడి త్రి కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు నూతన అక్షరాభ్యాస కార్యక్రమము ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి సంధ్య హాజరైనారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రములో చదువుతున్న చిన్నారులకు మంచి విద్యను అందించాలని అంగన్వాడి కేంద్రములకు కావలసిన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి సంధ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రములలో చేర్పించాలని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న మౌలిక సదుపాయాలు పోషక ఆహారాలు గురించి వివరంగా చిన్నారుల తల్లిదండ్రులకు వివరించినారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్రీమతి ఉమామహేశ్వరి శ్రీమతి నిర్మల అంగన్వాడి ఆయాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా వార్డు మెంబర్ శ్రీమతి చల్ల పూర్ణ ఏఎన్ఎం హెల్త్ సూపర్వైజర్ ఆశా కార్యకర్తలు ఐకెపి వారు చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇళ్ల మధ్య కల్లు దుకాణం తొలగించాలి....

ఎర్రవల్లి గ్రామపంచాయతీకి కాలనీ వాసుల పిర్యాదు...



**ఎర్రవల్లి జూన్ 17:** ఎర్రవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నివాస ప్రాంతం మధ్యలో కొనసాగుతున్న కల్లు దుకాణం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణం వద్ద అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని, పిల్లలు, మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ మేరకు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్

అనితకృష్ణసాగర్ మరియు పంచాయతీ సెక్రటరీ రంగన్నకు కాలనీ వాసులు బుదవారం రోజు వ్రాతపూర్వక పిర్యాదు అందజేశారు.

గతంలోనూ పిర్యాదు ఫలితం లేదు

కల్లు దుకాణం వల్ల గొడవలు, రాత్రిపూట అల్లర్లు, పరిసరాల్లో చెత్త, సీసాలు పడేయడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు పిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయంపై గతంలో కూడా పంచాయతీకి మౌఖికంగా, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వేరే ప్రాంతానికి మార్చాలని డిమాండ్

నివాస ప్రాంతం మధ్యలో కల్లు దుకాణం నిర్వహణ నిబంధనలకు విరుద్ధమని, కావున ఆ దుకాణాన్ని తక్షణమే తొలగించి జనావాసాలు లేని వేరే ప్రదేశానికి మార్చాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

పిర్యాదుపై సర్పంచ్ అనితకృష్ణసాగర్ స్పందిస్తూ, విషయాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.....

## రోడ్డు ప్రమాదంలో బిఆర్ఎస్ పార్టీ నాయకునికి తీవ్ర గాయాలు



**హుజూర్నగర్ సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** బిఆర్ ఎస్ పార్టీ మీటింగ్ కి హుజూర్నగర్ వెళ్లి వస్తుండగా గోపాలపురం బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాదం అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారానికి గోపాలపురం బ్రిడ్జి సమీపంలో ఉన్న మిల్లుకు సంబంధించిన రేకులు రోడ్డుపైకి వచ్చి పడే సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన నట్టే సైదయ్య హుజూర్నగర్ లో ఈరోజు జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ మీటింగ్ కు వెళ్లి వస్తుండగా గాలి దుమారానికి లేచి పడిన రేకులు అప్పుడే బైక్ పై వస్తున్న నట్టే సైదయ్య మండలంలో క్రియాశీలకమైన నాయకుడని కల్మలచెరువు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కోసం అనేక అపర్ణ కృషి చేస్తాడని పై పడటంతో తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం

ఈ ప్రమాదంలో నట్టేసైదయ్యకు రెండు కాళ్లు విరిగినట్లు ప్రాథమిక సమాచారం తెలుస్తుంది. ప్రస్తుతం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అక్కడ నుంచి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించేందుకు డాక్టర్లు సూచించినట్లు తెలిసింది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## సంకెళ్ల వెంకటేశ్వర్లు భౌతికయానికి నివాళులు అర్పించిన చింతకానిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ మరియు మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంకెళ్ల వెంకటేశ్వర్లు అకాల మృతి చెందగా వారి భౌతికాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు.

కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సంశెట్టి శ్రీనివాసరావు,బందెల నాగార్జున,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కంచం కోటేశ్వరావు,వార్డ్ సభ్యులు వలమల నాగేశ్వరరావు, వలమల వెంకటరామయ్య, బొల్లికొండ మధు, కాంగ్రెస్ నాయకులు సంకెళ్ల నాగేశ్వరావు, గోద వెంకన్న, బండి నారాయణ, గ్రామస్తులు తదితరులు నివాళులర్పించారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం...

- ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఆర్టీఏ అధికారులు ఉక్కుపాదం
- విస్తృతంగా తనిఖీలు.. పలు వాహనాలు సీజ్

**అలంపూర్, జూన్ 17:** విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే నిర్లక్ష్యానికి చెక్ పెట్టేందుకు రవాణా శాఖ అధికారులు జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూల్ బస్సులను గుర్తించి సీజ్ చేస్తున్నారు. ఇటీవల జరిగిన తనిఖీల్లో పలు లోపాలు వెలుగుచూడడంతో అధికారులు కఠిన చర్యలకు దిగారు.

### ఫిట్నెస్ లేని బస్సులు సీజ్

పాఠశాలలు పునః ప్రారంభం అయిన నేపథ్యంలో గత మూడు రోజులుగా గద్వాల జిల్లా కేంద్రంతో పాటు అలంపూర్ అయిజలో తనిఖీలు చేపట్టారు. అయిజ పట్టణంలో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో కాకతీయ, వైష్ణవి పాఠశాలలకు చెందిన బస్సులను పరిశీలించిన అధికారులు వాటికి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకపోవడం గుర్తించారు. వెంటనే ఆయా వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. జిల్లా రవాణా శాఖ అధికారి రాధిక ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎంవీఐ రామ్ చరణ్ తెలిపారు. ముఖ్యంగా అల్లంపూర్ నియోజకవర్గంలో అలంపూర్, అలంపూర్ చౌరస్తా , శాంతినగర్,రాజోళి,మానవపాడు ఎర్రవల్లి మండల కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలలు కొనసాగుతున్నప్పటికీ అత్యధికంగా అయిజ,శాంతి నగర్ పట్టణాల్లో ఉన్న ప్రైవేటు స్కూల్ వాహనాలు భద్రతపై ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. విద్యార్థుల భద్రతకు ముప్పు

ఫిట్నెస్ గడువు ముగిసిన బస్సులు, అత్యవసర ద్వారాలు సరిగా లేకపోవడం, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో లేకపోవడం, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు పనిచేయకపోవడం వంటి లోపాలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేస్తున్నారు.

### నిబంధనలు తప్పనిసరి

పాఠశాల బస్సులకు చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికెట్, బీమా, కాలుష్య నియంత్రణ ధృవపత్రం, స్పీడ్ గవర్నర్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, మహిళా అటెండర్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని రవాణా శాఖ సూచిస్తోంది. పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నాయనే విమర్శలు తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నాయి. పిల్లల భద్రత విషయంలో రాజీ పడకుండా అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### తనిఖీలు కొనసాగుతాయి

జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను దశలవారీగా తనిఖీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యమని నిబంధనలు






పాటించని స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తప్పవు అని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఇద్దరు వ్యక్తుల నుండి ప్రభుత్వం నిషేధిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసిన చింతకాని ఎస్సై జి నరేష్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలో చిన్న మండవ గ్రామంలో పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా సాయంత్రం 4 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ నిషేధిత పేలుడు పదార్థాలు కలిగి ఉండగా వారిని పట్టుకుని వారి వద్ద నుంచి జెలటిన్ స్టిక్స్-67 మరియు మరియు ఇతర వస్తువులు వారివద్ద నుండి స్వాదినం చేసుకొని వారిపై కేసు నమోదు చేయటం జరిగింది వారి వివరాలు తెలియజేశారు 1) ఆల్లకుంట్ల నరసింహారావు,2)వల్లెపు లక్ష్మణ్,3)కంది మల్లయ్య వా/శీ యల్లయ్య(శ్రీఫ్వ), =/శీ గుబ్బగుర్తి గ్రామం

## ఓటు హక్కును కాపాడుకోవాలి ..డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి..

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్**

ఈరోజు గట్టు మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో మధుసూదన్ అయ్యా అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు హాజరయ్యారు..

ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు మాట్లాడుతూ..

ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు..

(వా×= )స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు..

ప్రతి అరుదైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు బబుల్ రెడ్డి, సురేష్, వీర శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

ఈరోజు గట్టు మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో మధుసూదన్ అయ్యా అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ




కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు హాజరయ్యారు..

ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు మాట్లాడుతూ..

ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు..

(వా×= )స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు..

ప్రతి అరుదైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు బబుల్ రెడ్డి, సురేష్, వీర శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న పొద్దుటూరు గ్రామ సీనియర్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రొద్దుటూరు గ్రామస్తులు శ్రీ ఈలప్రోలు శ్రీనివాసరావు బి రమాదేవి ల కుమారుడు చిరంజీవి ఈలప్రోలు గోపి - మౌనిక ల పూలు పండ్లు వేడుక వైరా మండలం కొండకోడిమ గ్రామంలో ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గారు శ్రీ ఈలప్రోలు శ్రీనివాసరావు నాగిలిగొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ గడ్డం శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుద

## 2లక్ష 50 వేలు రూపాయల వాజ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే గారు



**సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్డకల్ మండలం పరిధిలో తాటికుంట గ్రామానికి చెందిన మాలకృష్ణ ం/శీ మాల హనుమంతుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయల వాజ లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

## జిల్లాపరిషత్ ఉన్నత పాటశాల( దౌదరి పల్లి) లో విద్యార్థి విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్ లను అందజేసిన కౌన్సిలయర్ ఎచీ= జగదీష్ గారు

**సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్ :** ఈ రోజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలను పిల్లలకు అందజేశారు, కౌన్సిలర్ గారు మాట్లాడుతు ప్రతిరోజు పిల్లలు పాఠశాలకు రావాలని,మంచిగా చుదువుకోని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్,నాగరాజు , కబడ్డి కృష్ణ , నరసింహులు, బాబు పాల్గొనడం జరిగింది.



# కె. టి దొడ్డి మండలంలో ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు

సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్ ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలం కేంద్రంలో గ్రామంలో, మరియు పాతపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

పాతపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ట్రాక్టర్ గోవిందు....

కె. టి దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.....
సత్యమ్మ , పరిమళ , మంగమ్మ , అంజనమ్మ

మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ



ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం గారికి మంత్రి గారికి మా ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ హనుమంతు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ నారాయణ , మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ఉరుకుందు, యుగంధర్ గౌడ్ , పాండు, వెంకన్న గౌడ్, కృష్ణ, వెంకటన్న గౌడు నాసిర్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో రూ. 610 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం

## మంత్రులు నారా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభం




మంగళగిరి, సీకే న్యూస్ ప్రతినిధి జూన్ 17: మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను విద్యా, ఐటీ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్, గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని ప్రాంతాల్లో రూ. 604.32 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) వ్యవస్థ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన అనంతరం మురుగునీటి నిర్వహణలో సమగ్ర మార్పులు చోటుచేసుకుని, ప్రజారోగ్యం మెరుగుపడటంతో పాటు పట్టణాల పరిశుభ్రతకు దోహదపడనుంది. అదే విధంగా, కాజా గ్రామ సమీపం లోని చెరువు అభివృద్ధి పనులను రూ. 3.30 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్సార్) నిధులతో చేపట్టగా, వాటిని కూడా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాకింగ్ ట్రాక్, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు, పచ్చదనం పెంపు చర్యలు చేపట్టనున్నారు. దీంతో చెరువు పరిసరాలు ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారనున్నాయి. ఇక పాత మంగళగిరి లోని వైకుంఠ మహా ప్రస్థానం అభివృద్ధి పనులను రూ. 3.25 కోట్ల వ్యయంతో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేశారు. ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ఈ మహా ప్రస్థానం ద్వారా ప్రజలకు మరింత గౌరవప్రద మైన సేవలు అందుబాటు లోకి రానున్నాయి.

ఈ సందర్భంగా లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంత మైన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫలించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి.

- నసనకోట ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఇక నుంచి ఇంటర్మీడియట్.
- జీ.ఓ విడుదల చేసిన ప్రభుత్వం.. అడ్మిషన్లు ప్రారంభం.
- సీఎం, మంత్రులకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు.
- మా ప్రాంత విద్యార్థినులకు ఇది వరం లాంటిదన్న సునీత.

రాప్తాడు, సీకే న్యూస్ ప్రతినిధి జూన్ 17: ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలించింది. వెనుకబడిన ప్రాంత మైన రామగిరి మండలంలో విద్యార్థినులకు ఇక నుంచి ఇంటర్మీడియట్ స్థానికంగానే చదివే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాలను ఇంటర్మీడియట్ కు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. రామగిరి ప్రాంతంలో చాలా ఏళ్లుగా పదవ తరగతి వరకు మాత్రమే విద్యార్థినులు చదువుకునే అవకాశం ఉండేది. రెసిడెన్షియల్ విద్య లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పదవ తరగతి తర్వాత చదువు మాన్పించే పరిస్థితి కనిపించేది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవీంద్ర ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత కు పలు సార్లు విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజాగా ప్రభుత్వం జీఓ నెం.6 ను విడుదల చేసింది. జీ.ఓ ప్రకారం ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. ఎంపీసీ-40, బైపిసి-40 సీట్లతో మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరణ మొదలైంది. 10 వ తరగతిలో 5 వందలు ఆ పై మార్కులు వచ్చిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజేపి బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ అన్నది ఈ ప్రాంత ప్రజల కల అని అన్నారు. ఇందు కోసం తాము చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. గతంలో విద్యార్థినులు 10 వ తరగతి తర్వాత చదువు మానేసే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇప్పటికే ఇక్కడ చదువుతున్న విద్యార్థినులు



చదువుల్లో రాణిస్తున్నారని, పదవ తరగతిలో కూడా మంచి మార్కులు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ లో కూడా ఈ పాఠశాల రాష్ట్రం లోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని అధ్యాపకులకు ఎమ్మెల్యే సునీత సూచించారు.

# శ్రీశ్రీ సవరమ్మ అవ్వ జాతర మహోత్సవానికి హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు



సికె న్యూస్ ప్రతినిధి గద్వాల్
ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం ద్యాగదొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సవారమ్మ అవ్వ జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,ఆశీస్సులను పొందారు....

అనంతరం,బాసు హనుమంతు నాయుడు గారిని గ్రామ పార్టీ నాయకులు,యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

గ్రామా ప్రజలందరికీ శ్రీ సవారమ్మ అవ్వ జాతర మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు....

గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఎలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామం పై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది అని అన్నారు.గ్రామంలో జాతర మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంట్లో పండగ వాతావరణం నెలకొందని అని అన్నారు...

గ్రామదేవత శ్రీ సవారమ్మ అవ్వ ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు మరియు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్పూర్తిగా అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు....

ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,నవీన్,నరేష్,సవరన్న,అంజి, తిమ్మప్ప,రజిని బాబు,హనుమంతు,రవి, నరసింహులు,వెంకటేష్, ప్రవీణ్, కృష్ణ, మోహన్, భీమేష్, ఆంజనేయులు, జమన్న,గోవిందు,రమేష్, సిద్దు,మరియు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# ఉపమాకలో పండగలా యోగాంధ్ర కార్యక్రమం.

యోగాసనాలు వేసిన అనిత, ఎంపీ సీఎం రమేష్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్.

నక్కపల్లి, సికె న్యూస్ ప్రతినిధి జూన్ 17: నక్కపల్లి మండలం ఉపమాక లోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పాల్గొని యోగాసనాలు వేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొని యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో యోగాసనాలు వేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత గొప్ప ప్రాచీన వారసత్వ సంపద అని, యోగాలో ప్రపంచానికే మన దేశం మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని, నేడు అనేక దేశాలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. ప్రస్తుత కాలంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో యోగా ఒక వరంలా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయించాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంత మైన, ఆనందకర మైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం జపాన్లో జరిగిన హాకీ ఆసియా కప్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించిన క్రీడాకారిణి నమ్మి గీతా శ్రీ ను హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్ సత్కరించారు. ఈ సందర్భంగా గీతా శ్రీ ను క్రీడా ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే వైద్య సేవలు పెమ్మసాని

- గుంటూరులో మొబైల్ మెడికల్ వ్యాన్ సేవల ప్రారంభం.
- ఏడాదికి రూ.45 లక్షల వ్యయంతో మరో మెడికల్ వ్యాన్ ప్రారంభం.
- ఏడాదికి 12,000 మందికి వైద్య సేవలు.
- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహకారంతో మొబైల్ వైద్య సేవలు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని.

గుంటూరు, సికె న్యూస్ ప్రతినిధి జున్ 17 : ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో హెచ్‌డీఎఫ్‌సీ సహకారంతో, గుంటూరులో మొబైల్ మెడికల్ వ్యాన్ సేవలను కేంద్ర గ్రామీణాభివృద్ధి ద కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ మొబైల్ మెడికల్ వ్యాన్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చాం అన్నారు. సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య సూచనలు ప్రజలకు వారి ప్రాంతంలోనే అందేలా ఈ సేవలు ఉపయోగపడతాయన్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు మొబైల్ మెడికల్ వాహనాలు ప్రజలకు సేవలందిస్తున్నాయని, వాటి టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తిరిగి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురానున్నాం తెలియజేసారు. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ నిర్వహణ కోసం ఏడాదికి సుమారు రూ.45 లక్షలు వెచ్చించనున్నాం. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వైద్య సేవలను వారి గుమ్మం వద్దకే తీసుకురావడమే మా లక్ష్యం అని తెలియజేసారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచనల మేరకు నెలకు సుమారు 1,000 మంది ప్రజలకు, ఏడాదికి దాదాపు 12,000 మందికి ప్రయోజనం చేకూరేలా ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ ను అందుబాటు లోకి తీసుకువచ్చాం అన్నారు. ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో ఆరోగ్య సేవలు అందించే దిశగా ఇది తొలి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేస్తాము అని తెలియజేసారు.



## ముహూర్తం ఫిక్స్ చేసిన అనిల్ రావిపూడి

విక్టరీ వెంకటేష్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ సంక్రాంతి ఎంటర్‌టైనర్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో నందమూరి కళ్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటంతో వెంకీ-కళ్యాణ్ రామ్ కాంబినేషన్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి కథతో రాబోతున్నారా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఈ ప్రెస్టీజియస్ సినిమాను అధికారికంగా పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధమైంది. ఈ క్రేజీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ యొక్క గ్రాండ్ పూజా కార్యక్రమం నేడు ఉదయం 9 గంటల నుండి ఘనంగా జరగనుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ సోషల్ మీడియా ద్వారా అధికారిక ప్రకటన చేశారు. వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో గతంలో వచ్చిన 'ఎఫ్2', 'ఎఫ్3', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు బాక్సాఫీస్ వద్ద నవ్వుల పండగను సృష్టించగా.. ఇప్పుడు కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో ఈ సంక్రాంతి ఎంటర్‌టైనర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఇక ఈ సినిమాకు జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ప్రొడ్యూస్ చేస్తున్నారు.

ఈ భారీ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ మరియు జీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. స్టార్ కంపోజర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

## 'నాగబంధం' ట్రైలర్ లాంచ్ ఎక్కడంటే..?




టాలీవుడ్‌లో తెరకెక్కుతన్న ప్రెస్టీజియస్ మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ చిత్రం 'నాగబంధం' ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జూలై 3న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ లాంచ్ చేయనున్నారు.

ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పీసీఎక్స్ స్క్రీన్‌లో జూన్ 19న లాంచ్ చేయనున్నారు. ఇప్పటికే టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ అవ్వగా, ఈ ట్రైలర్‌తో సినిమాపై హైప్ మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, అనసూయ, మురళీ శర్మ వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. మరి హైదరాబాద్‌లోనే పెద్ద స్క్రీన్ అయిన ప్రసాద్స్ పీసీఎక్స్‌లో నాగబంధం అద్భుతమైన విజువల్స్ ఇంకెంత గ్రాండ్‌గా కనిపిస్తాయో చూడాలి.

## హాట్ స్టార్!




## జోడీ అదిరిపోవాల్సిందే..!



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఆగస్టు 28న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే, శర్వానంద్ డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో ఒక అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను పట్టాలెక్కించనున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో శర్వానంద్ సరసన నటించేందుకు యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను హీరోయిన్‌గా సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో మంచు విష్ణు హీరోగా నటించిన 'కన్నప్ప' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి ప్రీతి అడుగుపెట్టింది. రీసెంట్‌గా 'బ్లాస్ట్' చిత్రంతో బాక్సాఫీస్ దగ్గర సందడి చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు శర్వా సరసన నటిస్తుందనే వార్త సినీ సర్కిల్స్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది. ఇక ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించనుండగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు నెలలో ప్రారంభం కానుంది. శర్వానంద్-శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## చిన్నారి అభిమాని కోరిక తీర్చిన పవన్ కళ్యాణ్..



పవన్ కళ్యాణ్... ఈ పేరు వింటేనే లక్షలాది మంది అభిమానుల నరాల్లో ఉత్సాహం ఉరకలెత్తుతుంది. తెరపై మాత్రమే కాదు, నిజ జీవితంలోనూ ఆయనొక రియల్ హీరో అన్నది పదే పదే రుజువవుతున్న వాస్తవం. పదవులు ఆయన వ్యక్తిత్వాన్ని మార్చలేవని, ఆపదలో ఉన్నవాడికి అండగా నిలిచే ఆయన మంచి మనసు ఎప్పటికీ మారదని తాజాగా జరిగిన ఓ సంఘటన మరోసారి నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం హోదాలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ... తన వీరాభిమాని కోసం, ఒక పసివాడి కోరిక తీర్చడం కోసం ఆయన వరంగల్ పర్యటనకు రావడం ఇప్పుడు అందరి హృదయాలను హత్తుకుంటోంది.

వరంగల్‌కు చెందిన నిరంజన్ అనే చిన్నారి గత కొంతకాలంగా ఒక అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. ఆ చిన్నారి.. పవన్ కళ్యాణ్‌కి పెద్ద ఫ్యాన్. చనిపోయేలోపులో ఆయనను చూడాలని పేరెంట్స్‌ని కోరాడు. దీంతో కొందరు చిన్నారి కోరికని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. పవన్‌కళ్యాణ్ ఆ వీడియోను చూసి చిన్నారి కోరికను నెరవేర్చడానికి వరంగల్ వచ్చారు. నిరంజన్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. ఐప్యాడ్‌లో ఓజీ సినిమా చూడమని చెప్పడమే కాకుండా ఓజీ 2కి చిన్నారిని గెస్ట్‌గా పిలుస్తానని చెప్పారు. అనంతరం చిన్నారి పేరు మీద పూజలు చేయించి.. పసిబిడ్డను కాపాడాలని అమ్మవారిని కోరుకున్నారు.

తన అభిమాన హీరో, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్వయంగా తన కోసం రావడంతో ఆ చిన్నారి కళ్ళలో ఆనందం వర్ణనాతీతం. ఆ ఫోటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక నిరంజన్ ని కలవడంపై పవన్ ఎమోషనల్ అయ్యారు. ఆ చిన్నారి ధైర్యాన్ని మెచ్చుకున్నారు. ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను.. అంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. పవన్ చేసిన పనికి ఫ్యాన్స్ మాత్రమే కాదు ప్రతిఒక్కరు అభినందిస్తున్నారు.

## ఫహాద్ ఫాజిల్ భార్య సంచలన పోస్ట్


మలయాళ స్టార్ హీరోయిన్ నజ్రియా నజీమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు సైతం పరిచయం చేయాల్సిన అవసరం లేదు. 'అంటే సుందరానికీ' చిత్రంతో తెలుగు కుర్రకారు గుండెల్లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇక నజ్రియా.. స్టార్ హీరో ఫహాద్ ఫాజిల్ భార్య అన్న విషయం కూడా అందరికీ తెల్సిందే. నిత్యం ఆమె ఫహాద్‌తో కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ అఫీషియల్ హ్యాండిల్‌లో షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'ఎద్దులు ఎర్రటి జెండాల వెనుక పరిగెడితే పిచ్చిదనుకునేదాన్ని, కానీ ఇప్పుడు నేను కూడా అదే పొరపాటు చేస్తున్నా' అని అర్థం వచ్చే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. దీంతో నజ్రియా - ఫహాద్ మధ్య ఏం అయ్యిందో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు.



సాధారణంగా రిలేషన్‌షిప్‌లో నెగిటివ్ క్వాలిటీస్ లేదా డేంజర్ సైన్స్‌ని చూపెట్టడానికి సోషల్ మీడియాలో రెడ్ ఫ్లాగ్ అనే పదాన్ని ఎక్కువగా వాడుతుంటారు. నజ్రియా ఈ రేంజ్ బోల్డ్ అండ్ సెటైరిక్ కోట్ పెట్టడంతో.. అసలు ఆమె వ్యక్తిగత జీవితంలో ఏమైనా జరిగిందా లేక ఏదైనా కొత్త సినిమా ప్రమోషన్స్ కోసం ఇలా పెట్టిందా అనే చర్చ సోషల్ మీడియాలో జోరందుకుంది. గతంలో కూడా నజ్రియా ఒక పోస్ట్ సోషల్ మీడియాను షేక్ చేసింది. సినిమాలు మానేసి డిప్రెషన్‌లో ఉన్నాను అని చెప్పడంతో.. ఈ జంట విడాకులు తీసుకుంటుందేమో అని అనుకున్నారు. కానీ, కొన్నిరోజుల తరువాత వీరిద్దరూ కలిసి కనిపించడంతో విడాకుల వార్తలకు చెక్ పడింది.

ఇక ఇప్పుడు సడెన్‌గా నజ్రియా.. రెడ్ ఫ్లాగ్ అని ఎవరిని అన్నది..? ఫహాద్-నజ్రియా మధ్య విభేదాలు తలెత్తయా..? అని నెటిజన్స్ ఆరాలు తీస్తున్నారు. ఇక ఫహాద్ నటుడిగా.. నిర్మాతగా బిజీగా ఉన్నాడు. 'పుష్ప' సినిమాతో ఆయనకు తెలుగులో కూడా మంచి గుర్తింపు లభించింది. మరి నజ్రియా చెప్పిన ఆ రెడ్ ఫ్లాగ్.. ఎవరు..? ఆమె ఎందుకు ఇలాంటి పోస్ట్ పెట్టింది ..? అనేది తెలియాలంటే నజ్రియా నోరు విప్పాల్సిందే.

## ఈసారి వర్కౌట్ అయ్యేనా..?




న్యాచురల్ స్టార్ నాని తన లేటెస్ట్ చిత్రం 'ది ప్యారడైజ్'తో పాన్ ఇండియా స్థాయిలో గట్టిగా కొట్టాలని భారీ ప్రణాళికలు వేస్తున్నాడు. గతంలో 'దసరా', 'హాయ్ నాన్న', 'హిట్ 3' చిత్రాల కోసం ఇతర భాషల్లో నెల రోజుల పాటు విస్తృతంగా ప్రమోషన్లు చేసినప్పటికీ, తెలుగు రాష్ట్రాల బయట ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే, ది ప్యారడైజ్ ఉత్తరాది, దక్షిణాది ప్రేక్షకులను ఖచ్చితంగా ఆకట్టుకుంటుందని నాని పూర్తి నమ్మకంతో ఉన్నాడు. దీనికోసం మేకర్స్ ప్రమోషన్ల నిమిత్తం భారీ బడ్జెట్‌ను కేటాయించారు మరియు హిందీతో పాటు ఇతర భాషల్లో రికార్డు స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. నిజానికి ఆగస్టులో విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడటంతో, త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.